బొమ్మ కాదు...

ఎందుకో సొంత ఊరంటే అందరికీ ప్రాణం లేచివస్తుంది. బాల్యంలో గడిపిన అనుభవాలన్నీ ఏండు వెన్నెలలను కాయిస్తాయి. ఏదో మహత్తరమైన ఆనందం ఆవరిస్తుంది. అర్థం కాని బహురసవత్తరమైన స్పందనతో శరీరం గగుర్పొడుస్తుంది. అది అనిర్వాచ్యం! అమూల్యకైవల్యం!

ఎంతో ఆశతో కొండంత సంతోషంతో పరుగులు పెడుతూ వస్తే ఏవీ ఆ గుర్తులు! స్మృతులు తప్ప ఏ సంకేతాలూ లేకుండా—కనీసం శిథిలాలైనా లేకుండా సొంత ఊరు రూపమే మార్చుకొంది. సంతోషమే కాని ... ఏదో ముభావం! మా ఇల్లు లేదు. ఆ స్థలంలో పెద్ద మార్కెట్ యార్డ్ వెలసింది. ప్రసన్న ఆంజనేయస్వామి గుడి లేదు. ఆ ప్రాకారంలో ఓ హోటల్ రూపు దిద్దుకొంది. మా బోర్డు స్కూలు గుర్తుపట్టడానికి వీలుకాకుండా క్రొత్త తొడుగులు తొడుక్కొంది. చెయ్యేరు కాలువా, ఇసుక తిన్నెలూ, దెయ్యాలబీడు ఏవీ లేవు. జిగేలు మనిపించే ఉస్మాన్‌నగర్ మొలిచిందక్కడ!

ఎందుకో గతం వెక్కిరిస్తోంది. ఏదో మూలుగు గుండెగదులలో వినిపిస్తోంది. అడుగులు భారంగా పడుతున్నాయి. క్రొత్త క్రొత్త మలుపులెన్నో తిరుగుతున్నాయి. ఏదీ! బొమ్మకొట్టం? కనిపించదే మాయమ్మ గుడిపె! ఎక్కడా ఆ బాదం చెట్టు? ఆనవాళ్లుకూడ లేకుండా తుడిచిపెట్టుకొని పోయిందే! కళ్లలో నీళ్లొచ్చాయి.

కాలమెంత కసాయిది!

కళ్లు మూసుకొంటే కన్నీళ్లు చెంపల మీదగా కారాయి. ప్రకృతి ఎంతగా మారిపోతుంది! అక్కడే ఒకర్నడిగాను...

"ఫాతిమా అని ఓ కట్టెలకొట్టామె ఉండేది ఓ పదైదు సంవత్సరాల క్రితం. ఇప్పుడామె..." నా మాటలు పూర్తికాకుండానే..

"ఆమె రెండు సంవత్సరాల క్రితమే చనిపోయింది సాబ్! ఆమె మొగుడు కువైట్‌కు వెళ్లి వేరేదాన్తో కులకడంతో భరించలేక కృంగిపోయింది. అవమాన భారంతో ఎంతో ఆవేదనతో అలమటించిపోయింది. ఒకరోజు ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఆ తరువాత వారం రోజులకు ఆమె శవం పెన్నానదిలో తేలింది. ఆ తరువాత..."

వినలేకపోయాను. హృదయం వేగంగా కొట్టుకోసాగింది. మౌనం రాజ్యమేలుతోంది. నిశ్శబ్దం తాండవం చేస్తోంది. అలనాటి మధుర స్మృతి రవళిస్తోంది. ఆ తల్లిపట్ల నాకున్న అనురక్తి మురళిస్తోంది. ఫ్లాష్‌బ్యాక్ కళ్లముందు నిలిచింది. సినిమారీల్‌లా కదలసాగింది.

అవి నేను టెంత్ చదివే రోజులు. తీరా మారా పదైదు సంవత్సరాలుండవు. ఏవేవో అల్లిబిల్లి కబుర్లు, ఏవేవో అల్లరి చిల్లరి పనులు. సెక్సంటే మోజా! డిషుండిషుం అనడం రివాజా! ఏ పనులైతే పెద్దలు చేయకూడదంటారో ఆ పనులు చేసి తీరాలనే పట్టింపు. చేసినప్పుడేదో గొప్ప! పొడుమాటలు, పొడుపనులని వేటినైతే ఈసడించుకొంటారో వాటిపైనే కన్ను. నిజం తెలుసుకొన్నప్పుడేదో ఫోజా!

ఓసారి బూతు బొమ్మల పుస్తకాన్ని చూస్తుంటే తిట్టిపోసింది పిన్ని.

రక్తం వేడెక్కేది!

ఆడకూతురెవరో స్నానం చేస్తుంటే తొంగి చూచినందుకు రసూల్ గాడికి దేహశుద్ధి జరిగిందని బాబాయి చెప్పాడొకరోజు.

ఎందుకు తొంగి చూడాలి! ఆలోచనలతో రోజులు గడుస్తూ ఉండేవి. అనుమానాలు రోజురోజుకు ఎక్కువౌతూ ఉండేవి. ఓ రోజు ఓ అయిడియా తట్టింది. తట్టడమే ఆలస్యం ఆచరణలో పెట్టాలనే నిర్ణయం కూడ జరిగింది. మా ఇంటి పెరట్లో ఓ పెద్ద బాదంచెట్టు ఉండేది. చెట్టెక్కి ఆకు గుబుర్ల మాటున కూర్చొంటే ఎవరికీ మనం కనబడము. మన కంతా కనిపిస్తూ ఉంటుంది. ఆ చెట్టు నానుకొనే మా ఇంటి వెనుకల బొమ్మ కొట్టం ఉంది. బొమ్మ వాళ్లు స్నానంచేసే మట్టిగోడల గది, పైకప్పు లేంది— బాగా కనిపిస్తుంది. అంటే, ఒక్కమాటలో బొమ్మ స్నానంచేస్తే బాదంచెట్టు పైనుంచి స్పష్టంగా కనబడుతుందన్నమాట!

బొమ్మ అంటే...ముప్పై అయిదు సంవత్సరాలుంటాయి. పచ్చని శరీరఛాయ. తెల్లని పలువరుస. తియ్యని పలుకు. చక్కని రూపం. తీర్చిదిద్దిన పాలరాతిశిల్పం. ప్రాణమున్న ఎల్లోరా ప్రతిరూపం అంత అందం నగ్నంగా ఉంటే ఎలా ఉంటుందో!

నేను చెట్టుకొమ్మపై ఆకు గుబుర్ల మాటున దాగుకొన్నాను. క్షణాలు, నిమిషాలు, గంటలు లెక్కపెడుతూఉన్నాను. బొమ్మ స్నానం చేసేందుకు వచ్చింది. చుట్టూచూచి ఎవరూ లేరని నిర్ధారించుకొంది. నేను ఎంతో ఆత్రంగా

డా॥గుమ్మనూరు రమేష్‌బాబు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

డి. ఎన్. — జమదాళ

నా వయస్సు 26 సం॥లు. 3 సం॥లుగా వికారంగా ఉండటం, వాంతి అవటం, ఆకలి లేకపోవటం, త్రేన్పులు రావటం, నిద్ర లేకపోవటం, తలనెప్పి మొ॥వి వస్తున్నాయి. డాక్టర్ల సలహామీద మందులు వాడాను.

★ మీరు మానసిక ఆందోళనతో బాధ పడుతున్నారని తెలుస్తున్నది. జీవితంలో ఏదో పొందలేకపోయామనే నిరాశ, నిస్పృహ ఇలా డిప్రెషన్‌కి దారితీసి సైకియాట్రిస్టుల సలహా కూడా పొందటం మంచిది. తాత్కాలిక ఉపశమనానికి ఎమిడాప్సిన్, డయాజెపాం మొ॥నవి మందులను వైద్యుల సలహా ప్రకారం వాడవలసి ఉంటుంది

పి. ఆర్. ఆర్. — ఏలూరు

నా వయస్సు 33 సం॥లు. చాలా కాలంగా విరేచనాలతో బాధ పడుచున్నాను. విరేచనాలు పల్చగా రోజుకి 2, 3 సార్లు అవటం, విరేచనం అయ్యేముందు తెల్లగా కుంకుడుకాయ నురుగు లాగా పడటం జరుగుతోంది. ఈ మధ్య మల పరీక్ష చేయించుకొంటే ఇ. హెచ్, రౌండ్ వర్మ్ ఉన్నట్లు తెలిసింది.

★ మీరు వ్రాసినట్లుగా మీ కడుపులో అమీబియాసిస్ అనే రోగం ఉంది. పైగా కడుపులో "రౌండ్‌వర్మ్స్" అనే ఎలిక పాములు ఉన్నాయి.

మీరు ఫ్లజెల్ మాత్రలను రోజుకి 800 మి. గ్రా. వంతున వరుసగా 10 రోజులు వాడండి తిరిగి మల పరీక్ష చేయించుకొని ఇంకా తగ్గకపోతే ఈ మందులను మళ్లీ వాడవలసి ఉంటుంది.

ఇది తగ్గిన తర్వాత రౌండ్ వర్మ్‌కి హెల్మాసిడ్ విత్ సెన్నా రెండు రోజుల పాటు వేసుకోవాలి

పి. కె. — కర్నూలు

నా వయస్సు 22 సం॥లు. నేను మా అక్కకూతురు ప్రేమించుకొన్నాము. పెద్దల అంగీకారం కూడ అయింది. 3 నెలల నుంచి నాకు ఒక అనుమానం ఉంది. మొదటిసారిగా ఒక అమ్మాయితో (వేశ్య) కలిశాను. వీర్యకణాలు అభివృద్ధి చెందలేదని ఆ వేశ్య ద్వారా తెలిసింది. సంసార జీవితానికి పనికి రానేమోనని అనుమానంగా ఉంది.

★ మీరు మెడికల్ కాలేజీ ఆస్పత్రులలోని వెనీరియల్ డిపార్టుమెంటులోని వైద్యులచేత పరీక్షింప చేయించుకోవటం మంచిది. వైవాహిక జీవితానికి అర్హులా కాదా అనే విషయాన్ని ఇతరులకన్నా వైద్యులు తీర్మానించటం మంచిది.

ఎల్. — కొత్తపేట

నా వయస్సు 22 సం॥లు. నెల రోజుల క్రితం ముక్కునుంచి కొద్దిగా రక్తం వచ్చింది. ఇలా ఇప్పటికి నాలుగుసార్లు వచ్చింది. ఏ విధమైన నెప్పిగాని బాధగాని ఉండదు అలా వచ్చినప్పటి నుండి ముక్కుకి జలుబు చేసినట్లుగా ఉంటుంది.

★ మీరు ఇ. ఎన్. టి వైద్యులకి చూపించుకోవలసి ఉంది. అక్కడి రక్తనాళాలలో ఏదైనా లోపం ఉన్నదీ లేనిదీ ఈ పరీక్షలవల్ల తేలుతుంది. చాలామటుకు ప్రత్యేక కారణం లేకుండా ఇలా జరిగే అవకాశం ఉంటుంది. బ్లీడింగ్ టైము, క్లాటింగ్ టైమ్ అనే పరీక్షలు చేయించుకొని వైద్యులకి చూపించండి. విటమిన్ కె, విటమిన్ సి, స్టిప్టోవిట్ కాల్షియం మొదలయిన మందుల వాడకం కొంత లాభదాయకంగా ఉంటుంది. తాత్కాలికంగా రక్తస్రావం ఆగటానికి స్థానికంగా అడ్రినలిన్ వాడతారు ★

బూమ్మ కాదు...

చూస్తున్నాను. ఏదో తమకం నా ఒళ్ళంతా ప్రాకుతోంది. బూమ్మ గుడ్డలు మొత్తం విప్పేసింది. బండమీద కూర్చొని నీళ్ళు పోసుకొంటోంది. నా చూపులు తీక్షణమయ్యాయి. ఆవిరి వేడిసెగలు క్రక్కుతోంది. బూమ్మదేహాన్ని పచ్చి పచ్చిగా చూడడం మొదలుపెట్టాను. ఏదో ఉద్రేకం నన్నావహించి ఊపివేయసాగింది. కళ్ళు . చెక్కిళ్ళు...పాలిండ్లు...పొక్కిలి .. అలా అలా ఒక్కొక్కటే చూస్తూ రాసాగాను.

ఆ మూడడంలో ఏదో మృగతృష్ణ చోటు చేసుకొంటోంది. కొంచెం ముందుకు వంగాను. పట్టుదొరకడంలేదు. కొద్దిగా వెనక్కు ఎచ్చాను. బూమ్మ కనిపించడంలేదు. ముందు ముందుకు తొంగి చూడసాగాను. జాగ్రత్తగానే వ్యవహరించసాగాను. అయితే ఏం... చేసేది తప్ప పని అని మనస్సాక్షికి తెలుసుకొబట్టి . . ఏదో వణుకు పుట్టింది. గ్రుడ్లనేమో చేస్తానన్న భయంతో కాకి రెండుసార్లు గట్టిగా పొడిచింది. కొమ్మ విరిగింది. కాలు జారింది. అంతే! అమాంతం క్రిందపడ్డాను. అమ్మా! అంటూ గావుకేక పెట్టాను ఆ తరువాత నాకేదీ గుర్తురాలేదు. కళ్ళు బైర్లుకమ్మినట్లు గుర్తుందంతే.

ఓ గంట గడిచింది. మెలుకువొచ్చింది నాకు. కళ్ళు తెరిచి చూస్తే . బూమ్మ ఒడిలో నేను! కళ్ళు తెరవగానే ... చిరునవ్వుతో లాలిస్తున్న బూమ్మ! నిమ్మరసం, పంచదార కలిపిన మంచినీళ్లిచ్చింది! చల్లని ఆ చేతులతో నా నొసట ద్దుద్దసాగింది.

"ఎందుకు బాబూ! చెట్టెక్కావు. ఏదో నా మీద పడబట్టి దెబ్బలు తగల్లేదు. అదే బండలమీద పడిఉంటే ఎంత ప్రమాదమయ్యేది. ఇంకెప్పుడూ చెట్టెక్కకు ఊఁ! ఒట్టువేయ్!"

చెమరిన కళ్లతో ఒట్టు వేయబోయి ఆ చేతిని చూచాను. నలిగి నుజ్జైంది.

"ఓ! ఇదా! అదే నీవు పడేటప్పుడు గోడమీది రాయొకటి దొర్లి నా చెయ్యిమీద పడ్డది! పోతుందిలే"—

"అమ్మా!" — అంటూ ఒడిలో తల దాచుకొన్నాను. ఆ తల్లి స్వాంతనలో ఉపశమించాను. ఆ దేవత దీవెనలో ఉద్యమించాను. అప్పటినుంచీ. ఆమె బూమ్మకాదు అమ్మ!

ఆ క్షణం నుంచీ . .

నేను బాబు కాదు, ఆమె కొడుకు మున్నాని!

పెద్ద చదువులకు ఊరొదిలాను! ఆమెను పోగొట్టుకొన్నాను. ఆమె కోసం ప్రయాసపడి వచ్చాను! కొండంత దుఃఖాన్ని కొనితెచ్చుకొన్నాను.

"సాబ్! ఆమె పాత ఫోటో కావాలంటే ఉంది. ఇద్గో ..."

ఎంతో ఆతురతతో ఆశతో దాన్ని లాగుకొన్నాను. మనిషి గుర్తుపట్టడానికి వీలులేకుండా ఆ ఫోటో పాడయి ఉంది. అయినా అదే నా ప్రాణం! ★